APTEL/25/A2844

# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 40   క్రిష్ణా, మంగళవారం 04- 11 - 2025   పేజీలు : 4   వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## తుమ్మలపాలెం రోడ్డు...

### కత్తుల వారి పాలెం గ్రామ లోని వంతెన ఏర్పాట్లకు మోక్షం



**పెడన,( క్రై%శీ% కౌంటర్ )నవంబర్ 3** అక్టోబర్ 30 వ తేదీన పవన్ కళ్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు గ్రామానికి వెళుతూ దారిలో పెడన నియోజవర్గం గూడూరు మండలం గూడూరు గ్రామంలో ఆగినప్పుడు కత్తుల వానీపాలెం వంతెన గురించి గూడూరు పర్ణశాల రోడ్డు గురించి రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. దాని నిమిత్తం సోమవారం కలెక్టర్ ఆఫీస్ నుంచి నాకు ఫోన్ రావడంతో కలెక్టర్ ని కలవటం జరిగింది.

ఈ సమస్యల మీద అంచనాలు తయారుచేసి పవన్ కళ్యాణ్ వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరించమన్నారని కలెక్టర్ తెలియజేశారు. త్వరలో తుమ్మలపాలెం రోడ్డు కత్తుల వారి పాలెం గ్రామంలోని వంతెన ఏర్పాటు కాగలదని జనసేన పార్టీ తరఫున తెలియజేస్తున్నాము.

## సముద్ర హారతి పకడ్బందీగా ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం,( క్రై%శీ% కౌంటర్) నవంబర్ 3** కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్ లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సముద్ర హారతికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈనెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడుతో కలిసి మంగినపూడి బీచ్ ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న విద్యుత్ దీపాలు, వాచ్ టవర్లు, బారికేడింగు తదితర ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ కార్తీక పౌర్ణమి రోజు తెల్లవారుజామున సముద్ర హారతి ఇచ్చే వేదిక ఏర్పాట్లు ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా చేయాలన్నారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్తాచెదారాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా వీలైనన్ని చెత్తకుండీలను, పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం సంచార మరుగుదొడ్లు ముఖ్యంగా మహిళల కోసం దుస్తులు మార్చుకునే గదులను సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. సముద్రం లోపలికి భక్తులు వెళ్లకుండా లో టైడ్, హైటైడ్ బారికేడింగులను గుంజలు పాటి జెండాలు, గట్టి వలలతో ఏర్పాటు చేయాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చున్నారు. అంతేకాకుండా బారికేడ్ల అవతల 10 పడవలను అందులో ఇద్దరేసి గజ ఈతగాళ్లు, 4 లైఫ్ జాకెట్లు, లైవ్ బాయిస్ సిద్ధంగా అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే పెదపట్నం బీచ్ లో కూడా ప్రమాదాల నివారణకు 4 పడవలు, గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇరువైపులా మూడేసీ చొప్పున మొత్తం 6 వాచ్ టవర్లను, 10 డ్రోన్లను, పబ్లిక్ అడ్రస్ సిస్టం తో సహా ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాల్సి ఉందన్నారు. ఫాల్కన్ వాహనాన్ని విజయవాడ నుండి రప్పించి ఎక్కడ ప్రమాదం జరిగే అవకాశం ఉన్న వెంటనే పసిగట్టి నివారించేందుకు తగిన చర్యలు తీసుకునే విధంగా పర్యవేక్షించాలన్నారు. చీకట్లోనైనా బాగా కనిపించే విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర హారతి కోసం ట్రాక్టర్ ట్రాలీలు, క్రేన్లను, తాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంట ఆర్డిఓ స్వాతి, మత్యశాఖ జెడి అయ్యా నాగరాజా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జె అరుణ, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, విద్యుత్ శాఖ ఈఈ గోవిందరావు, డిఎస్పి సిహెచ్ రాజా, ఎం వి ఐ సుప్రియ, ఎంపీడీవో వెంకటేశం, తహసిల్దార్ నాగభూషణం, మెరైన్ ఎస్సై సుభాష్ చంద్రబోస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వారం రోజులపాటు ఒకే ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమం - కలెక్టర్

### జిల్లాలో వారం రోజులపాటు ఒకే ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.

**మచిలీపట్నం,( క్రై%శీ% కౌంటర్) నవంబర్ 3** సోమవారం నాడు జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒకే ఆరోగ్య దినోత్సవం అవగాహన వారోత్సవాలపై రూపొందించిన ఫ్లెక్సీ ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 3 వ తేదీ సోమవారం నుండి 9వ తేదీ వరకు ఒకే ఆరోగ్యం వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు.

ఇందులో భాగంగా ఈనెల 4 వ తేదీన జునోటిక్ జబ్బుల పై పశుసంవర్ధక శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

ఈనెల 5వ తేదీన అన్ని పాఠశాలలు, కళాశాలల్లో జీవవైవిద్యం, ఆహార భద్రతపై పోటీలు చర్చలు ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించాలన్నారు.

ఈనెల 6 వ తేదీన పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.

ఈనెల 7వ తేదీన కీటకాల ద్వారా మంచినీటి ద్వారా వ్యాప్తి చెందే జబ్బుల పై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు .

ఈనెల 8వ తేదీన ఏ.యం.ఆర్ దినంగా పాటించి యాంటీబయాటిక్ మందుల వాడకంపై ఆరోగ్య సిబ్బందికి ఫార్మసిస్టులకు, జంతు ప్రేమికులకు అవగాహన కలిగించాలన్నారు.




ఈనెల 9వ తేదీన నివేదికలు డాక్యుమెంటేషన్లను సిద్ధం చేసి సమీక్షించుకోవాలన్నారు ఈ కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్యశాఖ తోపాటు పశుసంవర్ధక శాఖ విద్యాశాఖ కాలుష్య నియంత్రణ మండలి కలిసికట్టుగా భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ హరిహిం జాహీద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి ఆర్డిఓ స్వాతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశం







**మచిలీపట్నం,(క్రై%శీ% కౌంటర్ ) నవంబర్ 3** జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం నాడు మచిలీపట్నం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. తన ఛాంబర్ లో ఆయన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్యతో కలిసి జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను కమిటీ సభ్యులతో చర్చించారు. వైద్య పరీక్షల కోసం ఏఆర్టీ సెంటర్లకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉన్న లేబరేటరీలు, చికిత్స, కౌన్సిలింగ్ సెంటర్లు, ఇతర సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు యాంటీరెట్రోవైరల్ థెరపీ (ఏఆర్టీ) చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇతరులకు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని తెలిపారు. ఈ చికిత్స రక్తంలో వైరస్ స్థాయిని తగ్గిస్తుందని, రోగనిరోధక శక్తిని కాపాడటంతో పాటు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుందన్నారు. బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడే విధంగా సంబంధిత వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యాధి సంక్రమణపై పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో పాటు కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మచిలీపట్నంలో ఏఆర్టి సెంటర్ ఆధునీకరించారని, అయితే గుడివాడలోని ఏఆర్టి సెంటర్ కు సరియైన భవనం లేదని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ను కోరగా, అందుకు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామన్నారు. కమిటీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) పాత్రను వివరిస్తూ, హెచ్ఐవి బాధితులుగా మారిన వారి కుటుంబాలలో తలెత్తే సమస్యలు కారణంగా అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తూ బాధితులకు అండగా ఉంటుందని కలెక్టర్కు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 7,085 హెచ్ఐవి బాధితులు ఏఆర్టి సెంటర్ ద్వారా చికిత్స పొందుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. సమావేశంలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఏ వెంకట్రావు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎల్ మధుసూదన్ రావు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ సాక్షి గోపాలరావు, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ రవికుమార్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కమ్యూనిటీ ఛాంపియన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమట్టి దిబ్బల్లో జియో హెరిటేజ్ స్థలం గుర్తింపు

నగరంలో చికున్‌గున్యాతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. తమ వద్దకు వచ్చే వారిలో చికున్‌గున్యా బాధితులు రోజుకు కనీసం ముగ్గురు ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు. వారం రోజుల్లో సుమారు 30 మంది చికున్ గున్యా జ్వరాలతో వచ్చినట్టు కేజీహెచ్ ఓపీ గేటు ఎదురుగా క్లినిక్ నిర్వహించే ఒక ప్రముఖ వైద్యుడు వెల్లడించారు. కొందరు తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారన్నారు. ఎలా సోకుతుంది..చికున్‌గున్యా ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ వల్ల, ఆ జాతికి చెందిన మరో దోమ ద్వారా సోకుతుంది. ఇదే దోమ వల్ల డెంగ్యూ కూడా వస్తుంది. రోగుల్లో ఆకస్మిక, తీవ్రమైన జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులు ఉంటాయి. చేతులు, కాళ్లు, మణికట్టు, చీలమండ వద్ద నొప్పి అధికంగా ఉంటుంది. కొందరిలో తలనొప్పి, వికారం, వాంతులు, శరీరంపై దద్దుర్లు, నీరసం, అలసట ఉంటాయని వైద్యులు తెలిపారు. లక్షణాలను బట్టి చికిత్సను అందిస్తుంటారు. జ్వరం నాలుగు నుంచి వారం రోజులు ఉంటుంది. నొప్పులు మాత్రం కొందరికి రెండు వారాల నుంచి ఆరు నెలు వరకూ ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఇంటి పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలి

వారం, పది రోజులుగా రోజుకు రెండు, మూడు కేసులు వస్తున్నాయి. ఎక్కువమందిలో జాయింట్ పెయిన్స్ తీవ్రంగా ఉంటున్నాయి. పెయిన్ కిల్లర్స్ వాడకూడదు. వైద్యుల సలహా మేరకు మందులు వినియోగించాలి. లక్షణాలను బట్టి చికిత్స ఉంటుంది. చికున్ గున్యా బారినపడిన వారందరికీ జాయింట్ పెయిన్స్ ఉండవు. కొందరికి తీవ్రమైన తలనొప్పి, వాంతులు, వికారం ఉంటాయి. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

# కలెక్టరేట్లో ప్రజల నుండి 121 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది - కలెక్టర్

## ప్రజల నుండి అందే మీ కోసం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.



**మచిలీపట్నం,(క్రై%శీ% కౌంటర్ ) నవంబర్ 3** సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ పర్వీన్ జాహిద్, కె.ఆర్. ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డీవో స్వాతి, సిఐ శ్రీనులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించుకొని వాటిని సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు.

అ ప్రకారం కలెక్టరేట్లో 121 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి..

ఉయ్యూరు మండలం గండిగుంటకు చెందిన వృద్ధురాలు, దివ్యాంగురాలు అయిన గరిమెళ్ళ ఝాన్సీ రాణి(65) తన కుమార్తె శ్రీలక్ష్మి సహాయంతో చక్రాల కుర్చీలో కలెక్టరేట్కు రాగా జిల్లా కలెక్టర్ ఆమె వద్దకు స్వయంగా వెళ్లి ఆమె సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు శ్రీనివాసరావు తనను 2 సంవత్సరాల కిందట కానూరులోని అనాధాశ్రమంలో చేర్పించి వారికి నెలనెలా డబ్బులు చెల్లిస్తున్నారని, ఇటీవల గన్నవరం మండలంలోని ముస్తాబాద్ గ్రామంలో ఉన్న 3 సెంట్లు స్థలాన్ని అమ్మాలని తనపై ఒత్తిడి తెచ్చారని, తాను నిరాకరించడంతో ఆశ్రమం వారికి డబ్బులు చెల్లించడం లేదని, తాను అక్కడ నుండి ఈడుపుగల్లులో ఉన్న తన కుమార్తె ఇంటికి చేరుకున్నానని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదుకోవాలని కలెక్టర్కు విన్నవించారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఉయ్యూరు ఆర్డీఓ బిఎస్ హేలా షారోన్ కు ఫోన్ చేసి సీనియర్ సిటిజన్ కేసు కింద నమోదు చేసి సంబంధిత వ్యక్తికి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి దివ్యాంగురాలుతో మాట్లాడుతూ ఉయ్యూరు ఆర్డీఓ ను సంప్రదించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కోసూరి శివ నాగేంద్ర, కార్యదర్శి గౌరీశెట్టి నాగేశ్వరరావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ లక్ష్మణ స్వామి, కార్యదర్శి పంచకర్ల రంగారావు తదితర రైతులు అర్జీ అందజేస్తూ కౌలు రైతులు అందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, తుఫానులో నష్టపోయిన రైతులు, కౌలు రైతులందరికీ సజావుగా ఎన్యూమరేషన్ చేసి నష్టపరిహారం అందించాలని, నిబంధనలు సడలించి తుఫాను వలన నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని, నష్టపరిహారం పోను మిగిలిన మొత్తం ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, తుఫాను వలన పంట నష్టం పోయిన రైతులకు పంటల బీమా వర్తింపజేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీ అధ్యక్షులు శివ నాగేంద్రరావు, కార్యదర్శి గౌరీశెట్టి నాగేశ్వరరావు అర్జీ అందజేస్తూ మోంత తుఫాను నష్టపరిహారం సంబంధించి పూర్తి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, బంటుమిల్లి ప్రధాన కాలువ పరిధిలో రబీ వరి సాగుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

చల్లపల్లి మండలం లంకపల్లి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పరిసే చలపతిరావు, రైతులు కమ్మిల పెదబాబు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ వద్దకు వరి పైరు తీసుకుని వచ్చి చూపుతూ మాజేడు, లంకపల్లి గ్రామాలలో మోంత తుఫాను వలన వరి పైరుకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా పాలు పట్టే సమయంలో బలమైన ఈదురు గాలులు రావడంతో వంట నేల వాలి పోయిందన్నారు. కొంత పంట నేల వాలకపోయినా నీరు నిలిచి కంకుల్లో 25% నుంచి 50% గింజలు ఉన్నాయన్నారు. మొత్తం మీద కేజీన్నర గింజలకు గాను కేవలం 150 గ్రాములు అది కూడా తాలూతప్పలు ఉన్నాయన్నారు. తమ ప్రాంతంలో ఈ పంట నమోదు కాలేదని, ఎన్నుమురేషన్ నష్టాన్ని బట్టి సజావుగా లెక్క కట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

యనమలకుదురు డొంక రోడ్డు కు చెందిన తోట కృష్ణవేణి తన కుమార్తె లక్ష్మీ ప్రసన్న తో కలిసి కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరానికి వచ్చి తన సమస్యను సీఐ శీనుకు చెప్పుకొని ఉన్నట్లుండి తన ఒంటిపై పెట్రోల్ పోసుకోవడంతో ఒక్కసారిగా అధికారులంతా నిర్ఘాంత పోయారు. వెంటనే ఆమెను జిల్లా కలెక్టర్ తన వద్దకు పిలిపించుకొని తొందరపడవద్దు, అని ధైర్యంగా ఉండాలని చెబుతూ ఆమె సమస్యను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె కూతురు లక్ష్మీ ప్రసన్న కలెక్టర్ కు వివరిస్తూ తన తండ్రి శివకుమార్ ప్రొక్లైన్ మెకానిక్ గా పనిచేసేవారని, 2023లో చనిపోవడంతో ఆయన పేరుతో ఇన్సూరెన్స్ బీమా చేసి ఉన్నారని, అందుకు సంబంధించిన పత్రాలు అన్ని తన మేనత్త వద్ద ఉన్నాయని తండ్రి స్నేహితులు చెప్పారన్నారు. తన మేనత్తవారు తమను బెదిరిస్తున్నారని ఏ ఆదరువు లేదని బీమా మొత్తం వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు తన తల్లికి వితంతు పింఛను రావడంలేదని, దరఖాస్తు చేసుకోవాలంటే రేషన్ కార్డు లేదని, తమకున్న ఇంటిని అమ్మివేసినప్పటికీ విద్యుత్ బిల్లు తన తల్లి పేరు మీదే వస్తుందని, మార్పు చేయడానికి వీలు కావడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. వెంటనే జిల్లా కలెక్టర్స్ స్పందిస్తూ విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందంను పిలిపించి వారి సమస్యను వివరించగా ఆ ప్రాంతం ఎన్టీఆర్ జిల్లా ఎస్ ఈ పరిధిలోకి వస్తుందని చెప్పడంత ఎన్టీఆర్ జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈతో కూడా మాట్లాడి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. బీమా కంపెనీకి సంబంధించి పాలసీ బాండు పత్రాలు ఏమైనా ఉంటే అందివ్వాలని, వాటిలో నామిని ఎవరు ఉంటే వారికి చెల్లించే ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు కోడూరు మండలం పాలకాయ తిప్ప అవుట్ ఫాల్ స్లుయిజ్ నిర్మాణానికి సంబంధించి 39 కోట్ల రూపాయలతో రూపొందించిన ప్రతిపాదనలపై తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు.

గూడూరు మండలం కప్పలదొడ్డిలో మంచినీటి కొరత నివారణకు ఉపరితల జలాశయం నిర్మించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ కి సూచించగా, అందుకోసం 95 లక్షలు రూపాయల మేరకు అంచనాలు రూపొందించామని బదులిచ్చారు.

కంకటావ గ్రామపంచాయతీ పరిధిలో పడిపోయిన వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పగా ఇందుకోసం 10 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని జలవనరుల శాఖ డిఈ ఈ నారాయణరావు తెలిపారు.

నాగవరంలో మంచినీటి పైపులైను ఏర్పాటు పనులు ఎంతవరకు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి హరిహరనాథ్, జ జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జే అరుణ, రహదారులు భవనాలు శాఖ ఈఈ లోకేష్, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందం, ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్ రాణి, డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి దూరంగా క్కు ఉత్పత్తి తప్పిన లెక్కలు, అయినా యాజమాన్యం గొప్పలు


**92 శాతం ఉత్పత్తి సాధిస్తామంటూ సీఎంకు హామీ**

**అక్టోబరు నెలలో వచ్చింది 74 శాతమే...**

**ఆ విషయం మరుగుపరచేందుకు తిప్పలు**

**గత ఏడాది అక్టోబరు నెలతో పోలిక**

**అప్పటి పరిస్థితులు వేరు**



విశాఖపట్నం స్టీల్ ప్లాంటు యాజమాన్యం ఉత్పత్తి పెరిగిందని చెప్పుకోవడానికి నానాతంటాలు పడుతోంది. రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసిన యాజమాన్య ప్రతినిధులు 92 శాతం ఉత్పత్తి సాధిస్తామని హామీ ఇచ్చారు. అదే విషయం ఇక్కడకు వచ్చి ఉద్యోగులు, కార్మికులకు చెప్పి, అంతా కలిసి పని చేద్దామని, లక్ష్యం సాధిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఇప్పుడు అక్టోబరు నెలలో చూస్తే ఒక్కరోజు కూడా 92 శాతం ఉత్పత్తి సాధించలేదు. మొత్తంగా చూసుకుంటే మూడు బ్లాస్ట్ ఫర్నేస్(బీఎఫ్)ల ద్వారా 74 శాతమే ఉత్పత్తి తీశారు. అయితే, ఇది గత ఏడాది అక్టోబరు నెలతో పోల్చితే అధికమని, ప్లాంటును ముందుకు తీసుకువెళుతున్నామని గొప్పలు చెబుతున్నారు. గత ఏడాది (2024) అక్టోబరు పరిస్థితి పూర్తిగా వేరు. అప్పుడు ముడి పదార్థాలకు నిధులు లేవు. కర్మాగారం ఆర్థిక సమస్యలతో పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయింది. దాంతో ఉత్పత్తి బాగా పడిపోయింది. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ సమకూర్చాయి. దాంతో పూర్తి ఉత్పత్తి సాధించాల్సి ఉంది. కానీ అది చూపించలేక గత ఏడాది ఉత్పత్తితో ఈ అక్టోబరు ఉత్పత్తిని పోల్చి వృద్ధి రేటు నమోదు చేశామని చెప్పుకుంటోంది. ప్లాంటులో మూడు బ్లాస్ట్ ఫర్నేసుల ద్వారా రోజుకు 21 వేల నుంచి 22 వేల టన్నుల హాట్ మెటల్ తీయవచ్చు. అయితే సమస్యలు ఉన్నాయి కాబట్టి అంత చేయలేమని రోజుకు 19 వేలు టన్నులు చొప్పున 92 శాతం సగటు ఉత్పత్తి తీస్తామని యాజమాన్యం ప్రకటించింది. దీనికి అనుగుణంగా ముడి పదార్థాల సరఫరా పెంచి, అవసరమైన సంఖ్యలో కార్మికులను అందుబాటులో ఉంచాలి. కానీ వాటిని యాజమాన్యం విస్మరించింది. రెండో విడత వీఆర్ఎస్ ఇచ్చి 470 అధికారులను ఇంటికి పంపింది. మరో 550 మంది కాంట్రాక్టు వర్కర్లను తొలగించింది. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటు (ఆర్ఎంహెచ్పీ), కోక్ ఓవెన్, సింటర్ ప్లాంటులో ఇబ్బందులు ఉన్నాయి. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. దాంతో ఉత్పత్తి ఆశించిన విధంగా రాలేదు. అక్టోబరు నెలలో ఒక్కరోజు కూడా 19 వేల టన్నులు ఉత్పత్తి చేయలేకపోయారు. సగటున రోజుకు ఉత్పత్తి 16,336 టన్నులు మాత్రమే వచ్చింది. - బ్లాస్ట్ ఫర్నేస్-1లో రోజుకు సగటున 5,135 టన్నుల చొప్పున అక్టోబరులో 1,59,171 టన్నుల హాట్ మెటల్ వచ్చింది.

- బ్లాస్ట్ ఫర్నేస్-2లో రోజుకు 4,214 టన్నుల చొప్పున 1,30,629 టన్నుల ఉత్పత్తి వచ్చింది. - బ్లాస్ట్ ఫర్నేస్-3లో రోజుకు 6,988 టన్నుల చొప్పున 2,16,627 టన్నుల ఉత్పత్తి తీశారు. దీని ద్వారా రోజుకు ఎనిమిది వేల టన్నుల ఉత్పత్తి తీసే అవకాశం ఉంది. కానీ సాధించలేకపోయారు. మొత్తంగా చూసుకుంటే మూడు బ్లాస్ట్ ఫర్నేస్ల ద్వారా 5,06,427 టన్నుల హాట్ మెటల్ వచ్చింది. ఇది 74 శాతం మాత్రమే. అయితే గత ఏడాది అక్టోబరులో 66 శాతమే ఉత్పత్తి చేశామని, దానికంటే ఇప్పుడు 8 శాతం ఎక్కువ సాధించామని అధికారులు పేర్కొంటున్నారు.

# నవంబర్ 7న హాకీ శతాబ్ది వేడుకలు..

**జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరణ..**



**మచిలీపట్నం,(క్రై%శీ% కౌంటర్) నవంబర్ 3** భారతదేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా హాకీ శతాబ్ది వేడుకలకు జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ శ్రీకారం చుట్టారు.

కృష్ణా జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలో హాకీ శతాబ్ది వేడుకల గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాకీ భారతదేశపు గర్వకారణమైన జాతీయ క్రీడగా నిలిచిందన్నారు. జిల్లాలో హాకీ అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హాకీ కృష్ణ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడూరు జెడ్.పీ. హై స్కూల్లో నవంబర్ 7న శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్వీన్ జాహిద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి, సి ఐ శ్రీను, హాకీ కృష్ణా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సన్నిధి నాగసాయి శ్రీనివాస్, కార్యదర్శి శ్రవణం హరి కృష్ణ, కోశాధికారి పి.ఎస్. విఠల్, సభ్యులు యోగానంద, వేముల కృష్ణ, జ్యోతి, మంజు, మనోహర్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# నేవల్ ప్రాజెక్టు డీజీగా కె.శ్రీనివాస్



విశాఖపట్నం నేవల్ ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్గా వైస్ అడ్మిరల్ కె.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. నేవల్ డాక్యార్డ్ సూపరింటెండెంట్గా తన పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వం డైరెక్టర్ జనరల్గా నియమించింది. కోరుకొండ సైనిక్ స్కూల్, నేవల్ డిఫెన్స్ అకాడమీలో విద్య అభ్యసించిన ఆయన 1990లో నేవీలో ప్రవేశించారు. తన 35 ఏళ్ల సర్వీసులో సముద్రంలోనే ఎక్కువకాలం పనిచేశారు. యుద్ధ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విరాట్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. ఐఎన్ఎస్ విక్రమాదిత్యకు రష్యాలో మరమ్మతులు చేయాల్సి వచ్చినప్పుడు సూపరింటెండెంట్గా వెళ్లారు. యుద్ధ విమాన వాహక నౌకల ప్రాజెక్ట్కు ప్రిన్సిపల్ డైరెక్టర్గా పనిచేశారు. డీజీపీ హరీష్కుమార్గుప్తా సోమవారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కలియతిరిగారు. ఉదయం కొంతసేపు సీపీ శంఖబ్రతబాగ్చితో మాట్లాడారు. అనంతరం ప్రతి అంతస్థుకు వెళ్లి అక్కడున్న విభాగాలను పరిశీలించారు. కంట్రోల్ రూమ్కు వెళ్లి అక్కడి నుంచి నగరంలోని వివిధ కూడళ్లు, ప్రాంతాలు, రోడ్లకు సంబంధించిన సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. కమిషనరేట్ ఆవరణలో నిలిచిపోయిన భవన నిర్మాణాలను పరిశీలించి వాటి గురించి సీపీని ఆరా తీశారు. అక్కడి నుంచి పాత సీపీ కార్యాలయం, స్పెషల్ బ్రాంచి, ఏఆర్కాంప్లెక్స్ను పరిశీలించారు. కార్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉంచడంపై సీపీతోపాటు ఏఆర్ విభాగం అధికారులను అభినందించారు. జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఈనెల ఆరో తేదీన జరగనున్నాయని సీఈవో పి.నారాయణమూర్తి తెలిపారు. జడ్పీ సమావేశ మందిరంలో ఆరో తేదీ ఉదయం పది గంటలకు రెండో స్థాయీ సంఘ సమావేశం, 11 గంటలకు నాలుగు, మధ్యాహ్నం 12 గంటలకు ఏడు, ఒకటి స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయన్నారు. చైర్పర్సన్ ఛాంబర్లో ఉదయం 10.30 గంటలకు మూడు, 11.30 గంటలకు ఐదు, మధ్యాహ్నం 12.30 గంటలకు ఆరో స్థాయీ సంఘ సమావేశం జరుగుతాయన్నారు.

# కపిలేశ్వరాలయంలో భద్రత కట్టుదిట్టం



# ఖరీఫ్ కష్టం.. రబీ జాప్యం




మొంథా తుఫాన్ ఎఫెక్ట్ వ్యవసాయంపై తీవ్రంగా ఉంది. ఖరీఫ్ పంటలు భారీగా దెబ్బతినగా, రబీ సాగు ఆలస్యం కానుంది. జూన్ నుంచి సెప్టెంబరు ఆఖరు వరకు ఖరీఫ్ సీజన్‌గా... అక్టోబరు నుంచి రబీ సీజన్‌గా పరిణిస్తారు. జిల్లాలో అక్టోబరు తొలిపక్షంలో వేసే పంటలను కూడా ఖరీఫ్ సీజన్‌గానే లెక్కిస్తున్నారు ఖరీఫ్‌లో జిల్లాలో వ్యవసాయశాఖ పరిధిలో లక్షా 29వేల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేస్తారు. అలాగే ఉద్యాన శాఖ పరిధిలో మరో 20వేల హెక్టార్లలో మిర్చి, కూరగాయలు, ఇతరత్రా సాగవుతాయి. ఈ ఏడాది దాదాపు లక్షా 24వేల హెక్టార్లలో వ్యవసాయశాఖ పరిధిలో, 15వేల హెక్టా ర్లలో ఉ ద్యానశాఖ పరిధిలో పంటలు వేశారు. ప్రధానంగా కంది, పత్తి, వరి, సజ్జ, మొక్కజొన్న, బర్లీ పొగాకు, మిర్చి తదిత రాలు సాగు చేశారు. ఆ పంటల్లో అధిక శాతం పూత, పిందె, కోత దశలకు చేరా యి. కొంత విస్తీర్ణంలో ఎదుగుదల దశలో ఉన్నాయి. అక్టోబరు నెల ఖరీఫ్ పంటలకు కీలక సమయం. మరోవైపు రబీ పైర్లలో అత్యధిక భాగం అక్టోబరు, నవంబరుల్లోనే వేస్తారు. పశ్చిమ ప్రాంతంలో పొగాకు, శనగ అధికభాగం అక్టోబరులోనే సాగు చేస్తారు. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో నవంబరు, డిసెంబరులలో వాటి సాగు చేపడతారు. అక్టోబరు, నవంబరుల్లో అన్ని ప్రాంతాల్లోనూ వరినాట్లు వేస్తారు. అలా అక్టోబరు రబీ పంటల సాగుకు కీలకం. ఇలాంటి సమయంలో ఒక్కసారిగా తుఫాన్ విరుచుకుపడి జిల్లాను ముంచెత్తింది. కేవలం 36 గంటల వ్యవధిలో సగటున జిల్లాలో 18.40 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

నష్ట అంచనాల్లో అధికారులు

జిల్లాలో అక్టోబరులో సాధారణ వర్షపాతం 20.57 సెం.మీ కాగా ఏకంగా 49.96 సెం.మీ కురిసింది. పొన్నలూరు మండలంలో 25.02 సెం.మీ సాధారణ వర్షపాతం అయితే అక్కడ దాదాపు 70 సెం.మీ నమోదైంది. సంతనూతలపాడు, పీసీపల్లి పామూరు, ఒంగోలు, మర్రిపూడి, కొత్తపట్నం, కొండపి, కనిగిరి, చీమకుర్తి, సీఎస్‌పురం, మద్దిపాడు, ఎన్‌జీపాడు, పొదిలి, సింగరాయకొండ, టంగుటూరు తదితర మండలాల్లో 40 నుంచి 65 సెం.మీ వరకు కురిసింది. మిగతా మండలాల్లోనూ 30 నుంచి 40సెం.మీ పడింది. ఇలా సాధారణం కన్నా పలుచోట్ల అధికంగా ఈ నెలలో కురవడం, అందులోనూ తుఫాన్ సమయంలో భారీ వర్షాలు ముంచెత్తడంతో పొలంలో ఉన్న ఖరీఫ్ పంటలు బాగా దెబ్బతిన్నాయి. దాదాపు 40వేల హెక్టార్లలో పత్తి, మిర్చి, సజ్జ, కంది, వరి, పొగాకు, మొక్కజొన్న తదితర పంటలు నీట మునిగాయి. ఇంచుమించు 15వేల హెక్టార్లలో ఆ పంటలకు పూర్తిగా నష్టం జరిగినట్లు అధికార వర్గాలు అంచనా వేసి రైతువారీ నష్టాలపై ఎన్యుమరేషన్ చేస్తున్నారు.

పొగ నారుకు ఇక్కట్లే!

పశ్చిమ ప్రాంతంలో కనీసం పక్షం రోజులు, ఇతర ప్రాంతా ల్లో మూడు నుంచి నాలుగు వారాలపాటు భూములు ఆరే అవకాశం కనిపించడం లేదు. దీని వల్ల రబీలో కీలక పంట లైన శనగ, పొగాకు, మిర్చి, మినుము సాగు ఆలస్యం కానుం ది. ఒక్క వరి మినహా ఇతర ఏ పంటలను ప్రస్తుతం సాగు చేసే వీలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. పొగాకు నారు మడులు కూడా వర్షాలకు తుడిచి పెట్టుకుపోయాయి. కాస్తంత పొలం ఆరిన చోట పొగాకు సాగుకు మొక్కల కోసం రైతులు అవస్థ పడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

బురదమయంగా భూములు

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలు చేతికొచ్చే అవకాశం లేదు. నీటిలో రెండు మూడు రోజులు ఉన్న ఇతర విస్తీర్ణంలోని పంటలు కోలుకుంటున్నప్పటికీ ఆ పంటల ఉత్పత్తులు గణనీయంగా తగ్గి రైతులు భారీగా నష్టపోనున్నారు. మరోవైపు తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల ప్రభావం రబీ సాగుపైనా తీవ్రంగా చూపనుంది. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో శనగ, పొగాకు, మిర్చి వంటి పంటలను అక్టోబరులో ముమ్మరంగా వేస్తారు. అలాగే తూర్పు ప్రాంతంలో కాస్తంత ఆలస్యంగా వేసే ఆ పంటలకు భూములు సిద్ధం చేసే పని ఆ సమయంలో జోరుగా సాగుతుంది. అయితే అక్టోబరు 20 నుంచి వర్షాలు ప్రారంభమై తుఫాన్ సమయంలో ముంచెత్తడంతో పొలాల్లో భారీగా వర్షపు నీరు పారి బురదమయంగా మారాయి. అవి పూర్తిగా ఆరి సేద్యం చేస్తే తప్ప పంటలు వేసే అవకాశం లేదు.

---

కార్తీక మాసం రెండో సోమవారం. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉ ండటంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో ఆలయ మార్గంలో ఆంక్షలు విధించారు. పోలీసులు, టీటీడీ విజిలెన్స్ అధికారులు ముందస్తు జాగ్రత్తగా అన్నారావు సర్కిల్ మీదుగా కపిలేశ్వరాలయానికి వెళ్లే కేటీరోడ్డు రెండు వైపులా బారికేడ్లు పెట్టి వాహన రాకపోకలను హరేరామ హరేకృష్ణ మార్గం వైపు మళ్లించారు. ద్విచక్ర వాహనాలను కూడా అనుమతించలేదు. ఆలయంలోకి నంది సర్కిల్ నుంచే క్యూలైన్‌ను ఏర్పాటు చేశారు. ఆంజనేయస్వామి సన్నిధి సమీపంలోని ఉద్యానవనం(జంగిల్ బుక్)లో కార్తీక దీపాలు వెలిగించడానికి వెళ్లి, వచ్చేలా క్యూలైన్‌ను సడలించారు. జలపాతం, పుష్కరిణి వైపు వెళ్లకుండా గేట్లను అమర్చారు. స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకుని బయటకు రాగి, వేప చెట్టు వద్ద పూజలు చేయడం ఆనవాయితీ. ఈసారి ఆ అవకాశం లేకుండా క్యూలైన్ పెట్టారు. కార్తీక దీపాలు వెలిగించాక దర్శనానికి వెళ్లడానికి భక్తులు అవస్థలు పడ్డారు. కొందరు దర్శనం చేసుకోకుండానే దీపాలు వెలిగించి తిరుగుముఖం పట్టారు. ఇక, కపిలేశ్వరాలయం దీపాల వెలుగులతో నిండిపోయింది. జంగిల్ బుక్‌లో దీపాలు వెలిగించి పూజలు చేశారు. సాయంత్రం దీపాలు వెలిగించడానికి వచ్చే భక్తుల సంఖ్య కొంత పెరిగింది. ఇక, కపిలతీర్థంలోకి అనుమతించలేదు. జిల్లాలోని అన్ని శివాలయాలు, జలపాతాల వద్ద కూడా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

# మిర్చి రైతును ముంచేసిన మొంథా తుఫాను

**బలమైన ఈదురు గాలులకు నేలకొరిగిన పంట**

**ప్రశ్నార్థకంగా మారిన దిగుబడులు**

**పెట్టుబడి అయినా వస్తుందా రాదా అనే భయం**

**ప్రభుత్వం ఆదుకోవాలంటున్న మిర్చి రైతులు**



పశ్చిమ ఎన్టీఆర్ జిల్లాలో ఈ ఏడాది సుమారు 30 వేల ఎకరాల్లో రైతులు మిర్చి పంట సాగు చేశారు. వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగైంది. కౌలుతో కలుపుకొని ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి అయ్యింది. తోటలు పూత, పిందె దశలో ఉన్నాయి. తెగుళ్లు, చీడపీడలు కూడా లేకపోవడంతో తోటలు ఎదుగుతూ, కాపునకు దిగుతున్న తరుణంలో మొంథా తుఫాన్ విరుచుకుపడింది. పల్లపు, లోతట్టు ప్రాంతాల్లోని మిర్చి తోటలు దెబ్బతిన్నాయి. నీళ్లు నిలబడటంతో తోటలు ఎర్రబడ్డాయి. బలమైన ఈదురుగాలులకు మొక్కలు పక్కకు ఒరిగాయి. కొన్ని తోటల్లో చెట్లకొమ్మలు విరిగాయి. పూత రాలిపోయింది. ఒరిగిన చెట్లను రెండోరోజే నిలదొక్కించారు. అయితే, మిర్చి తోటలకు కనిపించని నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. నేలకొరిగిన చెట్లు నిలదొక్కుతున్నప్పటికీ కాపుపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఆశించిన దిగుబడులు రావటం కష్టమని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీనికితోడు పెట్టుబడి కూడా బాగా పెరుగుతుందంటున్నారు. సాధారణంగా ఎకరాకు రూ.1.50 లక్షలకు అయ్యే పెట్టుబడి, అధిక వర్షాలు, తుఫాన్ వల్ల రూ.2 లక్షల పైగా అవుతుందంటున్నారు.

పుంజుకుంటున్న మార్కెట్

రెండేళ్లుగా మిర్చి మార్కెట్‌లో సంక్షోభం ఏర్పడింది. క్వింటాకు రూ.10 వేల నుంచి రూ.13 వేలలోపు మాత్రమే ధర వచ్చింది. ఒకప్పుడు తాలు కాయల ధర కూడా ఎర్ర కాయలకు లభించకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల నుంచి మార్కెట్‌లో కదలిక వచ్చిందని అంటున్నారు. క్రమేణా ధరలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. రెండు రోజుల క్రితం గుంటూరు మార్కెట్‌లో తేజ రకానికి క్వింటాకు కనిష్టంగా రూ.13 వేలు, గరిష్టంగా రూ.15,700 ధర పలికింది. లావులకు సంబంధించి 334 రకానికి కనిష్టంగా రూ.12,500, గరిష్టంగా రూ.15 వేలు ధర పలికింది. ప్రస్తుతం మార్కెట్లో ధర పెరుగుతుండటం రైతులకు కొంత ఊరట కలిగించే అంశం.

# టిప్పర్లతో తిప్పలు

విజయవాడ–హైదరాబాద్ ఎన్‌హెచ్–65, ఇబ్రహీంపట్నం–ఛత్తీస్‌గఢ్ ఎన్‌హెచ్–30పై నిత్యం భారీసంఖ్యలో కంకర వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, జి.కొండూరు మండలాల్లోని వందలాది రాతి క్వారీలు, సమీపంలోని పెద్దపెద్ద క్రషర్ల నుంచి రాత్రీ పగలు తేడా లేకుండా వందల సంఖ్యలో టిప్పర్లు పలు గ్రామాలకు కంకరను రవాణా చేస్తున్నాయి. టిప్పర్లలో కంకరను ఓవర్‌లోడు చేస్తున్నారు. డ్రైవర్ టాప్ క్యాబిన్‌పై కూడా కంకరను పోసి మరీ రవాణా చేస్తున్నారు. కంకర కిందకు కారకుండా ఉండేందుకు పట్టాలు కూడా కట్టట్లేదు. ఈ క్రమంలో జాతీయ రహదారుల్లోని పలు కూడళ్ల వద్ద, జంక్షన్లు ఉన్నచోట కంకర కింద పడుతోంది. పశ్చిమ ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న జంక్షన్లలో, రింగ్ సెంటర్లలో రోజూ 4 నుంచి 5 ట్రాక్టర్ల మేర టిప్పర్ల నుంచి కంకర కింద పడుతోంది. వీటివల్ల వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి.

నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఘోరంగా..

నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇసుక రీచ్‌లు, గ్రావెల్, కంకర క్వారీలు, సిమెంట్ ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడి నుంచి జిల్లాలోని ప్రాంతాలకే కాకుండా, ఇతర జిల్లాలకు ఇసుక, కంకర, సిమెంట్ సరఫరా అవుతుంది. టిప్పర్లు, డంపర్లలో పరిమితికి మించి లోడ్ చేస్తున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఆరు టైర్ల టిప్పరుకు 10 టన్నులు, 10 టైర్లకు 18 టన్నులు, 12 టైర్లకు 26 టన్నులు, 14 టైర్లకు 32 టన్నుల మేర లోడింగ్ చేయాలి. అదే డంపర్‌కు అయితే 35 టన్నుల వరకు లోడ్ చేసుకోవచ్చు. కానీ, టిప్పర్లు, డంపర్ల యజమానులు ఓవర్ లోడింగ్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. భారీ టిప్పర్లకు, డంపర్లకు 60 నుంచి 70 టన్నుల వరకు లోడింగ్ చేస్తున్నారు. వీటివల్ల జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు గ్రామీణ రోడ్లు ధ్వంసమవుతున్నాయి.



# అన్నదాతలకు కడగండ్లు



తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు శారదా నది ఉధృతంగా ప్రవహించడంతో మండలంలో పలుచోట్ల నది గట్లు కోతకు గురయ్యాయి. కాజ్‌వేలు నామరూపాల్లేకుండా కొట్టుకుపోయాయి. నదిలో వరద పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు ఆయా గ్రామాల రైతులు పొలాలకు వెళ్లడానికి వీలుకాని పరిస్థితి నెలకొంది. తగరంపూడి గ్రోయిన్ వద్ద ఏటిగట్టుకు గండి పడడంతో భోగాపురం, చాకిపల్లి, పీఎస్‌పేట, తదితర గ్రామాల రైతులకు పొలాలకు ఎలా వెళ్లాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఇక్కడ గట్టు పూర్తిగా తెగిపోయి ఉ ంటే పంటపొలాలు ముంపునకు గురయ్యేవని, పశువులు వరద నీటిలో కొట్టుకుపోయాయని అంటున్నారు. మరోవైపు గవరవరం వద్ద కాజ్‌వే కొట్టుకుపోయింది. దీంతో నదికి అవతల వైపున వున్న సుమారు రెండు వేల ఎకరాల పంటపొలాలకు వెళ్లేందుకు దగ్గర దారి లేకుండా పోయింది. కాజ్‌వే మీదుగా కె.కోటపాడు మండలం పైడంపేట, చౌడువాడ ప్రాంతాల ప్రజలు చోడవరానికి రాకపోకలు సాగిస్తుంటారు. కాజ్‌వే కొట్టకుపోవడంతో రైతులు చుట్టూ తిరిగి పొలాలకు వెళ్లాల్సి వస్తున్నది. బెన్నవోలు వద్ద నది గట్టు బలహీనంగా మారింది. మరోసారి వరద వస్తే గండ్లు పడడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు. ఇక రాయపురాజుపేట ఎర్రిగెడ్డపై ఉన్న కాజ్‌వే గతంలోనే కొట్టుకుపోగా, ఊరగెడ్డ వద్ద ఉన్న చిన్న వంతెన గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో రాయపురాజుపేట రైతులు ఊరగెడ్డకు అవతల వైపు వున్న పంట పొలాలకు వెళ్లిరావడానికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి చోడవరం మండల పరిధిలో పెద్దేరు, శారదా నదుల గట్ల పటిష్ఠతకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రయాణికులు, కార్మికులు ప్రభుత్వానికి రెండు కళ్లు



చిత్తూరు రూరల్, నవంబరు 3 ప్రయాణికులు, ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి రెండు కళ్లు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం చిత్తూరు ఆర్టీసీ బస్టాండు ఆవరణలో నూతనంగా నిర్మించిన డిస్పెన్సరీని ఆర్టీసీ చైర్మన్ నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ బాగుంటుందన్నారు. ఇందులో భాగంగానే బస్టాండులోనే నూతన డిస్పెన్సరీని రూ.54 లక్షలతో నిర్మించామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క కొత్త బస్సును కూడా తీసుకురాలేక పోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,400 నూతన సర్వీసులు తీసుకొచ్చిందని అన్నారు. జనాభాలో సగమైన మహిళల కోసం స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ కన్నా ఏపీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం చాలా బాగా అమలవుతోందన్నారు. తిరుపతిలో కూడా రూ.3.94 కోట్లతో డిస్పెన్సరీ, ఆర్టీసీ గెస్ట్‌హౌసను ప్రారంభించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అనంతపురం, నంద్యాల, హిందూపురంలో డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. కార్మికులుల ఆరోగ్యంగా ఉంటే సంస్థ లాభాల్లో ఉంటుందన్నారు. స్త్రీశక్తి పథకం అమలుకు సహకరిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాక సంస్థ అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ఎంతో కాలంగా వేచి ఉన్న ఉద్యోగులకు చంద్రబాబు నాయుడు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల కోసం బస్టాండులోనే డిస్పెన్సరీని ఏర్పాటు చేయించడంపై మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిస్పెన్సరీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పూతలపటు ఎమ్మెల్యే మురళీమోహన్, వైస్ చైర్మన్ మునిరత్నం, ఆర్టీసీ జోనల్ మేనేజర్ నాగరాజు, చిత్తూరు డీపీటీవో రాము, చుడా చైర్‌పర్సన్ హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే.. డిస్పెన్సరీ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్‌లో ఎమ్మెల్యే జగన్మోహన్ ఫొటో లేకపోవడంతో అధికారులపై ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆ బ్యానర్‌ను తొలగించారు.

# మంటల్లో బైక్



బొమ్మనహాళ్, నవంబరు 3 కళ్యాణదుర్గం–బళ్లారి రాహదారిపై మండల కేంద్రం సమీపాన సోమవారం సాయంత్రం బైక్‌లో ఉన్నఫలంగా మంటలు చెలరేగడంతో అది పూర్తిగా కాలిపోయింది. మండలంలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన విజయ్ సరిహద్దులోని బంక్‌లో పెట్రోలు వేయించుకుని, సొంతూరికి వస్తున్నాడు. చెక్‌పోస్టు సమీపాన బైక్ ఇంజిన నుంచి పొగ రావడంతో వెంటనే ఆపి దిగేశాడు. క్షణాల్లోనే మంటలు చెలరేగి బైక్ బూడిదైంది.

# సినిమా



## కే-ర్యాంప్ ఈవెంట్‌లో బండ్ల గణేష్

కిరణ్ అబ్బవరం లేటెస్ట్ సినిమా కే- ర్యాంప్ థియేటర్లలో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం (నవంబర్ 03) హైదరాబాద్ లో ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. హీరో కిరణ అబ్బవరంతో పాటు చిత్ర బృందమంతా ఈ ఈవెంట్ కు హాజరైంది. అలాగే పలువురు సినీ ప్రముఖులు కూడా సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "నిజంగా ఇది కే ర్యాంపే. వరసగా హిట్ల మీద హిట్లు కొడుతున్నారు మా తమ్ముళ్లు రాజేష్, శివ. సినిమా ఇండస్ట్రీలో వార్నింగ్స్ వర్కవుట్ కావు.. రాజకీయాల్లో అవుతాయి. ఈ రోజు ఓ కుర్రాడి గురించి చెప్పాలి.. రాయచోటి అనే చిన్న ఊరు నుంచి వచ్చి బెంగళూరులో జాబ్ చేసి.. హీరో అయ్యాడు. మీకేదనిపిస్తే అది చేయండి.. మీ అమ్మ నాన్న కోసం మీ కలలు చంపుకోకండి. ఒక సినిమా హిట్ అవ్వగానే హే వాట్సాప్ వాట్సాప్ అంటూ కాల మీద కాలేసుకుంటున్న ఈ రోజుల్లో.. హిట్ల మీద హిట్లు కొడుతూ నా ఇంట్లో కుర్రాడిలాగా ఉన్నాడు కిరణ్ అబ్బవరం. కిరణ్‌ను చూస్తుంటే చిరంజీవి గారూ గుర్తుకొస్తున్నారు. రేపో మాపో భారతరత్న తీసుకోబోతున్న చిరంజీవిని నువ్వు ఆదర్శంగా తీసుకో. ఈ కుర్రాడు పని చేసిన ప్రతీ సినిమా కొత్త దర్శకుడితోనే. ఒక్క సినిమా హిట్టైతే లోకేష్ కనకరాజ్ తీసుకురా, రాజమౌళిని తీసుకురా, సుకుమార్‌ను తీసుకురా అంటారు.. కిరణ్ అబ్బవరంను చూసి నేర్చుకోండి. కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వండి. మీరు ఒకరోజే కొత్త వాళ్లే కదా.. కిరణ్ వరసగా ఆరుగురు కొత్త దర్శకులను పరిచయం చేసాడంటే ధైర్యం, ఖలేజా ఉన్నోడు ఈ కుర్రాడు. కే ర్యాంప్ అంటే ఇదే. ఆస్తి వారసత్వంగా ఇవ్వొచ్చు.. తెలివి ఎవ్వడూ వారసత్వంగా ఇవ్వలేడు. 1000 కోట్లు ఇస్తా గబ్బర్ సింగ్ ఇస్తారా నాకు.. కష్టపడితే విజయం వస్తది.. వాట్సాప్ వాట్సాప్ అంటే రాదు. నీ ఫ్యూచర్ కే ర్యాంప్' అని ప్రసంగించాడు బండ్ల గణేష్.చోటాకే ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ఫస్ట్ డే నెగిటివ్ టాక్‌తో మొదలైంది.. కానీ డే బై డే టాక్ పెరిగి బ్లాక్‌బస్టర్ స్టేజీకి వచ్చింది.. ఇలాంటి ఫలితం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను.. మా హీరో కిరణ్ అబ్బవరంతో పాటు అందరికీ థ్యాంక్స్' అని చెప్పుకొచ్చారు.

'సినిమాను ఇంత బాగా ఆదరించినందుకు థ్యాంక్యూ.. నా ప్రతీ సినిమా అప్పుడు బండ్ల గణేష్ గారూ సపోర్ట్ చేస్తూ ఉంటారు. కిరణ్ అబ్బవరం గారూ ఈ సినిమా కోసం బాగా కష్టపడ్డారు.. అందరికీ థ్యాంక్స్' అని బ్రహ్మకడలి తెలిపారు.





## మఖానా మంచిదే..కానీ,

తామర గింజలు లేదా ఫూల్ మఖానా ఆరోగ్యానికి మంచిదే అయినా అతిగా తినడం అనారోగ్యం అని మీకు తెలుసా? తామర గింజల్లో కాల్షియం అధికంగా ఉండడంతో శరీరం, ఎముకల్లో కాల్షియం నిక్షేపణ పెరుగుతుంది. దీని వల్ల చర్మంపై ఎలర్జీ, కొరోనరీ ఆర్టనరీ వ్యాధి, కిడ్నీల్లో రాళ్లు పెరిగే అవకాశం ఉంది. మఖానాలోని ఉప్పు రక్తపోటును పెంచి గుండె సంబంధిత వ్యాధులను ప్రేరేపిస్తుంది. మఖానాను అతిగా తినడం వల్ల జ్వరం, దగ్గు, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

మఖానా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, దీనికి అనేక నష్టాలు కూడా ఉన్నాయి. మఖానా ఇనుము, ఫైబర్, ప్రోటీన్, కాల్షియం మంచి మూలం. ఇది గ్లూటెన్ రహితం కూడా. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు తామర గింజలను తినకుండా ఉండాలి. వాటిని తినడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. నిజానికి, శరీరంలో కాల్షియం స్థాయిలు పెరిగినప్పుడు, అది మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. తామర గింజల్లో మంచి మొత్తంలో కాల్షియం ఉంటుంది. కాబట్టి వాటిని తినకుండా ఉండాలి.

తామర గింజల్లో కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, అతిగా తినడం వల్ల భారీగా బరువు పెరిగే అవకాశం ఉంది. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు వీటిని తినడం మానేయండి. వీటిలో కాల్షియం రాళ్ల సైజు పెరిగే విధంగా చేస్తాయి.



## ఈ 5 టిప్స్‌తో దెబ్బకు రిపేర్ అవ్వాల్సిందే..

శీతాకాలంలో, ఉష్ణోగ్రతలు పడిపోయినప్పుడు శారీరక విధులు సహజంగానే నెమ్మదిస్తాయి. నీటిని తీసుకోవడం తగ్గుతుంది.. దీని వలన శరీరం నుండి విషాన్ని బయటకు పంపడం కష్టమవుతుంది. శీతాకాలంలో, ప్రజలు ఎక్కువగా వేయించిన లేదా కారంగా ఉండే పదార్థాలు అలాగే.. తీపి ఆహారాలను తింటారు.. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈ ఆహారాలు ప్రేగులపై ఒత్తిడిని కలిగిస్తాయి.. విషపూరితం పేరుకుపోయే అవకాశాన్ని క్రమంగా పెంచుతాయి. అదనంగా, శీతాకాలంలో బహిరంగ కార్యకలాపాలు తగ్గుతాయి. చెమట తక్కువగా ఉంటుంది. రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ఇది శరీరం సహజంగా శుభ్రపరిచే ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇలా చలి కాలంలో శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది.శీతాకాలంలో, జీర్ణక్రియ మందగిస్తుంది.. శరీరం బరువుగా, అలసటగా అనిపిస్తుంది. నీరు త్రాగకపోవడం, నిద్ర లేకపోవడం వంటి ఆహారపు అలవాట్లను నిర్లక్ష్యం చేయడం వల్ల మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్, అలసట, పొడి చర్మం, రోగనిరోధక శక్తి బలహీనపడటం వంటి సమస్యలు సులభంగా వస్తాయి. ఈ సీజన్‌లో బాహ్య సంరక్షణ మాత్రమే కాకుండా అంతర్గత సమతుల్యత కూడా అవసరం.. ఆరోగ్యకరమైన అలవాట్లు శరీరాన్ని శుభ్రంగా, తేలికగా ఉంచడమే కాకుండా, శక్తిని కాపాడుకోవడానికి, మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి, రోజంతా చురుకుగా ఉండటానికి కూడా సహాయపడతాయి. అందువల్ల, శీతాకాలంలో స్వీయ సంరక్షణ చాలా ముఖ్యం..ఈ శీతాకాలంలో మీ శరీరాన్ని డీటాక్స్ చేయడానికి ఈ 5 సులభమైన మార్గాలను అనుసరించండి..ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తూ.. శీతాకాలపు డీటాక్స్ అనేది కష్టమైన ప్రక్రియ కాదని.. మీ దినచర్యలో కొన్ని సాధారణ దశలను జోడించడం వల్ల శరీరంపై సానుకూల ప్రభావం ఉంటుందని చెప్పారు. ఉదయం నిద్రలేవగానే గోరువెచ్చని నీరు నెమ్మదిగా తాగడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రియం అవుతుంది. ఇది విషాన్ని నెమ్మదిగా తొలగించడంలో సహాయపడుతుంది.

మీ ఆహారంలో పప్పుధాన్యాలు, గంజి, సూప్, ఉడికించిన కూరగాయలు, ఖిచ్డి వంటి తేలికపాటి, వెచ్చని, ఇంట్లో తయారుచేసిన భోజనం ఉండాలి.

రోజూ 10-15 నిమిషాలు సింపుల్ స్ట్రెచింగ్ వ్యాయామం లేదా యోగా సాధన చేయడం వల్ల రక్త ప్రవాహం మెరుగుపడుతుంది.. అలాగే.. బిగుతు తగ్గుతుంది.

చక్కెర ట్రీట్‌లు, ప్యాక్ చేసిన స్నాక్స్‌ను పరిమితం చేయండి. ఎందుకంటే ఈ ఆహారాలు శరీరంలో మంట, విషాన్ని పెంచుతాయి.

నిద్రలో శరీరం సహజ శుభ్రపరిచే ప్రక్రియ చాలా చురుకుగా ఉంటుంది. కాబట్టి, సమయానికి పడుకోవడం, తగినంత నిద్ర పొందడం కూడా చాలా ముఖ్యం. ఈ చర్యలు శీతాకాలంలో తేలికైన, స్పష్టమైన శరీరాన్ని నిర్వహించడం సులభతరం చేస్తాయి.

ఇవి కూడా అవసరం..

మద్యం %-% శీతల పానీయాలను మితంగా త్రాగాలి.

సాయంత్రం వేడి పానీయాలను ఎంచుకోండి.

కొంత సమయం ఎండలో కూర్చోవడం మరిచిపోవద్దు..

ఆమ్లా, నారింజ వంటి కాలానుగుణ పండ్లను ఆహారంలో చేర్చుకోండి..

మంచిగా నీరు తాగండి.. అలాగే.. 7-8 గంటలపాటు నిద్ర పొందండి..

## టీమిండియాకు ఇచ్చింది ఒరిజినల్ వరల్డ్ కప్ ట్రోఫీ కాదా ?

భారత మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఫైనల్‌లో సౌతాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించింది. ఈ చారిత్రక విజయం తర్వాత ఆటగాళ్లకు మెరిసిపోతున్న ప్రపంచకప్ ట్రోఫీని బహూకరించారు. అయితే, క్రికెట్ అభిమానులకు ఓ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారత జట్టుకు అప్పగించిన ఈ అసలు ట్రోఫీని కొద్దిసేపటికే వెనక్కి తీసుకుంటారు. దీనికి కారణం ఐసీసీ నిబంధనలే. ఐసీసీ టోర్నమెంట్‌లలో అసలైన ట్రోఫీని విజేత జట్టు ఎందుకు ఇవ్వదు ? దానికి బదులుగా ఏమి ఇస్తారు? ఆ వివరాలు ఈ వార్తలో చూద్దాం.

ఐసీసీ నిబంధనల ప్రకారం ఏ ఐసీసీ టోర్నమెంట్‌ను గెలిచినా విజేత జట్టుకు అసలైన ట్రోఫీని శాశ్వతంగా ఇవ్వరు. బహుమతి ప్రదానోత్సవం, ఫోటో సెషన్ తర్వాత, అసలు ట్రోఫీని తిరిగి ఐసీసీకి అప్పగించాలి. దీనికి బదులుగా విజేత జట్టుకు డమ్మీ ట్రోఫీని ఇస్తారు. ఈ డమ్మీ కూడా దాదాపు అసలు ట్రోఫీ లాగే ఉంటుంది. దీని



తయారీలో బంగారం, వెండి కూడా వాడతారు. ఐసీసీ 26 సంవత్సరాల క్రితమే ఈ నిబంధనను తీసుకొచ్చింది. అసలైన ట్రోఫీ దొంగతనానికి గురికాకుండా లేదా పాడవకుండా ఉండేందుకు ఈ చర్య తీసుకున్నారు. అసలైన ట్రోఫీని ఐసీసీ దుబాయ్ ప్రధాన కార్యాలయంలో భద్రపరుస్తారు.

భారత జట్టు అందుకున్న ప్రపంచకప్ ట్రోఫీ డిజైన్, విశేషాలు చాలా ప్రత్యేకమైనవి. మహిళల ప్రపంచకప్ 2025 ట్రోఫీ బరువు 11 కిలోలు, దీని ఎత్తు దాదాపు 60 సెంటీమీటర్లు ఉంటుంది. ఈ ట్రోఫీ వెండి, బంగారంతో తయారు చేశారు. దీనికి మూడు వెండి స్తంభాలు ఉన్నాయి. అవి స్టంప్స్, బెయిల్స్ ఆకారంలో ఉంటాయి. పైభాగంలో రౌండ్‌గా బంగారంతో చేసిన గ్లోబ్ ఉంటుంది. ఈ ట్రోఫీపై ఇప్పటివరకు ప్రపంచకప్ గెలిచిన జట్ల పేర్లు చెక్కి ఉంటాయి. ఈసారి మొదటిసారిగా భారత్ పేరు కూడా ట్రోఫీపై చేరింది. ఇప్పటివరకు జరిగిన 13 ప్రపంచకప్ ఎడిషన్లలో ఆస్ట్రేలియా 7 సార్లు, ఇంగ్లాండ్ 4 సార్లు, న్యూజిలాండ్ ఒకసారి, భారత్ ఒకసారి టైటిల్‌ను గెలుచుకున్నాయి.

హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. నవీ ముంబైలో జరిగిన ఫైనల్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 298 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫైనల్‌లో షఫాలీ వర్మ అత్యధికంగా 87 పరుగులు చేసి, రెండు వికెట్లు కూడా పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. దీప్తి శర్మ కూడా 58 పరుగులతో పాటు, 5 కీలక వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వాల్వార్ట్ 101 పరుగులు చేసినప్పటికీ జట్టును గెలిపించలేకపోయింది.



## టీమిండియా ప్లేయర్లపై కనక వర్షం..

ప్రపంచకప్‌ను గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెటర్లపై ప్రస్తుతం సన్మానాలు, నగదు పురస్కారాల వర్షం కురుస్తోంది. బీసీసీఐ ఏకంగా రూ.51 కోట్ల భారీ నగదు బహుమతిని జట్టుకు ప్రకటించింది. గతంతో పోలిస్తే మహిళా క్రికెటర్లకు ఇప్పుడు అత్యధిక స్థాయిలో పారితోషికం లభిస్తోంది. అయితే, ఈ భారీ మొత్తమంతా ఆటగాళ్లకు పూర్తిగా చేరుతుందా? లేక ఆదాయపు పన్ను, జీఎస్టీ రూపంలో కొంత కోత పడుతుందా? క్రికెటర్ల ఆదాయానికి సంబంధించి పన్ను నిబంధనలు ఎలా ఉన్నాయి? ఒక్కో కేటగిరీకి ఎంత పన్ను భారం పడుతుందో పూర్తి వివరాలు తెలుసుకుందాం.

క్రికెట్ ఆడే క్రీడాకారులు, క్రీడాకారిణులకు మ్యాచ్ ఫీజు, కాంట్రాక్టులు, నగదు బహుమతుల రూపంలో ఆదాయం వస్తుంది. ఈ ఆదాయంపై భారతీయ ఆదాయపు పన్ను నిబంధనలు వర్తిస్తాయి. క్రీడాకారులకు వచ్చే ఆదాయంపై వార్షికంగా వర్తించే ఆదాయపు పన్ను స్లాబ్ రేట్ల ప్రకారం పన్ను లెక్కింపు జరుగుతుంది. బీసీసీఐ లేదా ఐపీఎల్ వంటి సంస్థలు చెల్లించేటప్పుడే 10% నుంచి 30% వరకు టీడీఎస్?ను మినహాయించుకుంటాయి.

ప్లేయర్లు తమ వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్?ను దాఖలు చేసే సమయంలో ఇప్పటికే కట్ అయిన టీడీఎస్‌ను లెక్కించి, మిగిలిన పన్ను బాకీని చెల్లించాల్సి ఉంటుంది. క్రికెటర్ల ఆదాయం వివిధ రకాలుగా ఉంటుంది, వాటికి వేర్వేరు పన్ను నిబంధనలు వర్తిస్తాయి. బీసీసీఐ, ఐపీఎల్ నిర్వహించే మ్యాచ్‌లలో భారతీయ క్రికెటర్ల మ్యాచ్ ఫీజుపై 10% టీడీఎస్ కట్ చేస్తారు. ఐపీఎల్‌లో ఆడే విదేశీ క్రీడాకారులకైతే 20% టీడీఎస్‌ను మినహాయిస్తారు. దీనితో పాటు ఈ ఆదాయానికి 18% జీఎస్టీ కూడా వర్తిస్తుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ లేదా బీసీసీఐ ప్రకటించిన ప్రైజ్ మనీ వంటి వాటి నుంచి వచ్చే నగదుపై 30% టీడీఎస్ కట్ చేస్తారు. ఈ బహుమతి మొత్తానికి మాత్రం జీఎస్టీ వర్తించదు.

ప్లేయర్లు ప్రకటనలు, కోచింగ్, కామెంటరీ, టీవీ షోలు వంటి వాటి ద్వారా పొందే ఆదాయంపై 10% టీడీఎస్, 18% జీఎస్టీ వర్తిస్తాయి. ఉదాహరణకు, బీసీసీఐ ప్రకటించిన రూ.51 కోట్ల బహుమతిలో ఒక క్రీడాకారిణికి రూ.కోటి లభించింది అనుకుంటే, ఆమెకు పడే పన్ను భారం ఇలా ఉంటుంది. రూ.కోటి బహుమతిగా వస్తే, దీనిపై 30% టీడీఎస్ కట్ చేస్తారు. అంటే, ఆమెకు రూ.70 లక్షలు మాత్రమే అందుతుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.